ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక

# నిజం చెప్తుతాం

సంచిక : 01 సంపుటి : 50 ఎడిటర్ : క్రాంతి కుమార్ 05 - 11 - 2024 మంగళవారం 4 పేజీలు వెల : 2/-

## ఏపీ టెట్ ఫలితాల విడుదల.. అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు



**అమరావతి, ( నిజం న్యూస్ ) :** ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు.

# ఎన్డీయే విజయం సాధిస్తుంది : మోదీ



**చాయ్‌బస ( నిజం న్యూస్ ) :** జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. " ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార?ండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార?ండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. "చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయి" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.



## బాణాసంచాపై శాశ్వత నిషేధం ఎందుకు విధించకూడదు..?

### ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ ( నిజం న్యూస్ ) :** 'ఢిల్లీలో బాణాసంచాపై శాశ్వతంగా నిషేధం ఎందుకు విధించకూడదు' అని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నిషేధం ఉన్నప్పటికీ.. దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడంతో ఢిల్లీలో వాయు కాలుష్యం రికార్డు స్థాయిలో పెరిగిందన్న నిపుణుల కమిటీ నివేదికను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ నివేదికపై ఢిల్లీ ప్రభుత్వం, ఢిల్లీ పోలీస్ కమిషనర్ స్పందన కోరింది. వారంరోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని, ఈ నెల 14న తిరిగి విచారణ చేపడతామని కోర్టు పేర్కొంది. బాణాసంచా కాల్చడంపై 'శాశ్వత నిషేధం' జారీచేయడానికి సంబంధించి ఢిల్లీ ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. ఢిల్లీలో 2025 జనవరి 1 వరకు అన్ని రకాల బాణాసంచా తయారీ, నిల్వ చేయడం, విక్రయాలు, ఆన్‌లైన్ ద్వారా పంపిణీ, కాల్చడంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ మండలి (డిపిసిసి) నిషేధం విధించిన ఉత్తర్వులను కూడా కోర్టు పరిశీలించింది.

# పాత టెండర్లు రద్దు



- అమరావతి చుట్టూ రింగురోడ్లు
- జనవరిలోగా ప్రధాన భవనాలకు టెండర్లు
- రాజధాని పరిధిలో ఐదు రిజర్వాయర్లు
- సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి నారాయణ

**అమరావతి ( నిజం న్యూస్ ) :** సిఆర్‌డిఏ పరిధిలోని పాత టెండర్లు అన్నింటిని రద్దు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో సిఆర్‌డిఏ అథారిటీ 39వ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 15 అంశాలను చర్చించారు. సమావేశ నిర్ణయాలను మీడియా ప్రతినిధులకు మంత్రి నారాయణ వివరించారు. సిఆర్‌డిఏ అథారిటీ తీసుకున్న నిర్ణయం మేరకు పాత టెండర్లన్నింటిని రద్దు చేస్తామని మంత్రి చెప్పారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలు తప్ప మిగిలిన పనులకు డిసెంబరు 31లోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు జనవరి 2025లోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచంలోనే ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు ఆమోదం తెలిపిందని, అయితే వరద నివారణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని బ్యాంకు ప్రతినిధులు కోరారని వివరించారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోని అమరావతిలో కొండవీటి, పాలవాగు గ్రావిటీ రిజ ర్వాయర్లు, నీరుకొండ, కృష్ణాయపాలెం,శాఖమూరు, ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజీ రిజర్వాయర్లను నెదర్లాండ్స్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారుల నిర్మాణం జరిగినా ఔటర్, ఇన్నర్ రింగురోడ్లనూ నిర్మిస్తామని మంత్రి తెలిపారు. అమరావతి అభివృద్ధి కోసం 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచామని, వాటిల్లో రూ.35 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించామని తెలిపారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతోపాటు రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబంధించిన పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతిలో పనులన్నింటిని నిలిపివేసిందని చెప్పారు. కాంట్రాక్టు ఏజెన్సీలకు బిల్లులు చెల్లించకుండా పెద్దఎత్తున బకాయిలు పెట్టిందని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన చీఫ్ ఇంజినీర్ల కమిటీ నివేదికి ఇచ్చిందని, ఆ నివేదికను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వివరించారు.

## విశాఖలో ఎన్ఐపిఇఆర్

### కేంద్ర మంత్రి నడ్డాకు ఎంపి లావు వినతి



**న్యూఢిల్లీ ( నిజం న్యూస్ ) :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐపిఇఆర్)ను త్వరగా ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాను టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ కేంద్ర మంత్రి జెపి నడ్డాను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నైపర్ సంస్థ గడచిన ఆరేళ్లుగా ఆగిపోయిందని, దాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేసే విషయంపై చర్చించినట్లు తెలిపారు. నైపర్ సంస్థకు భూమితో పాటు, అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రూ.30 వేల కోట్ల నుండి రూ.40 వేల కోట్లు ఫార్మా ఎగుమతులు విశాఖ కేంద్రంగా జరుగుతున్నాయని, వీటికి అనుగుణంగా నైపర్‌ని విశాఖపట్నంలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రికి చెప్పినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారికి చేయాల్సిన ఆరోగ్య పరీక్ష కేంద్రాలను ఉత్తరాంధ్రలో గానీ, రాయలసీమలో గానీ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. 10 లక్షల జనాభాకు 100 మెడికల్ సీట్లు అనే నిబంధనను సవరించి రాష్ట్రంలో మెడికల్ సీట్లు పెంచేలా వెసులుబాటు ఇవ్వాలన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

# నీటి సంరక్షణతో కరువుకు చెక్! : పవన్

- రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 54 కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు.
- నీటి సంరక్షణతో కరువుకు చెక్!
- కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్ ప్రత్యేక దృష్టి
- ఉపాధి నిధులతో 10 రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు చర్యలు
- అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు



**అమరావతి ( నిజం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 54 కరువు మండలాలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలు వలస పోకుండా నివారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావం ఉన్న ఆయా ప్రాంతాల్లో ఉపాధి నిధులతో నీటి సంరక్షణ పనులు పనులు చేపట్టాలని సూచించారు. ప్రత్యేక బృందాలు పర్యటించి.. కరువును అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలన్నారు. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. నీటి వనరులను సమకూర్చే పనులు చేపట్టకపోవడం, చేసిన పనులే మళ్లీ చేపట్టడంతో నిధులు నిర్వీర్యమైపోయాయని అధికారులు చెబుతున్నారు.

### ఇంకుడు గుంతలు, కందకాలు..

వర్షాలు పడకపోవడంతో శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోని 54 మండలాలను తీవ్ర దు ర్భిక్ష ప్రాంతాలుగా ప్రభుత్వం పేర్కొంది. కమిషనర్ కృష్ణతేజ ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన పనులపై మార్గదర్శకాలు జారీచేశారు. పంటకుంటలు, అమృత్ సరోవర్ పనులు, కాంటూర్ కందకాలు, నీటి నిల్వ కందకాలు, ఇంకుడు గుంతలు, అంతర్గత కందకాలు, రింగ్ కందకాలు, భూగర్భజల సంరక్షణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామా ల్లో ఒక రోజు ముందు దండోరా వేయించి గ్రామసభలో పనులను ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధి పనుల్లో పాల్గొనేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు నివారణ చర్యలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముక్ కుమార్ నాయకత్వంలో జాయింట్ కమిషనర్ జె.సునీత, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలాజీ, డీఎల్‌డీఓ అనూరాధను సభ్యులుగా నియమించారు.

### నీటి సంరక్షణ పథకాలపై దృష్టి

ప్రత్యేక నీటి సంరక్షణ పనులు చేపట్టి వీలైనంత త్వరగా కరువు నివారణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పంటకుంటలు తవ్వి రైతుల పొలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో భూగర్భజల మట్టం పెరిగేలా చర్యలు తీసుకుంటారు. పశువుల కోసం తాగునీటి చెరువులను నిర్మిస్తారు. ప్రజల కోసం తాగునీటి చెరువును ఉపాధి నిధులతో చేపడతారు. ఊట చెరువులు, బోరుబావుల వద్ద నీటి రీచార్జ్ ఫిట్‌లు, ప్రభుత్వ భవనాల పైకప్పుపై పడిన వర్షపు నీటి సంరక్షణ, కందకాల నిర్మాణం, చెక్‌డ్యాం మరమ్మతులు, చెక్‌డ్యాంల నిర్మాణం, మంచినీటి చెరువుల పునరుద్ధరణ, పశువుల చెరువుల పునరుద్ధరణ, వ్యక్తిగత భూముల్లో 25 రకాల పండ్ల తోటల పెంపకం, మునగ నర్సరీలు, పూలతోటలు, మల్బరీ తోటల పెంపకం, వ్యక్తిగత రైతుల భూముల్లో బహువార్షిక గడ్డి పెంపకం, వ్యక్తిగత సోక్‌పిట్‌ల నిర్మాణం, గ్రా మ పంచాయతీ, ప్రభుత్వ స్థలాల్లో గ్రామవనం, కాలువ గట్లపై, కొండ ప్రాంతాల్లో మొ క్కల పెంపకం, రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని నిర్ణయించారు.

# ప్రజాసేవకే అంకితమైన చిడిపి పంచాయతీ సర్పంచ్ పాలడుగుల.లక్ష్మణరావు



**తూర్పు గోదావరి జిల్లా ( నిజం న్యూస్ ) :** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి పంచాయతీ సర్పంచ్ పాలడుగుల.లక్ష్మణరావు నిరంతరం ప్రజా సేవకే అంకితం అవతున్నారు.జిల్లా సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులుగా కొన సాగుతున్న ఆయన చిడిపి పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.నిత్యం జనం...జనం.. అంటూ వారి బాగు కోసం నిరంతరం పరితపిస్తూ ఉంటారు ఆయన.తన పంచాయతీలోనే కాదు జిల్లాలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా వెంటనే నేనున్నానంటూ ముందుకెళ్ళి ఆదుకుంటారు లక్ష్మణరావు.అఃదుకే జిల్లా ప్రజలు ఆయనను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారు ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన.ఎవ్వరికి ఏ కష్టమెచ్చినా.లక్ష్మణరావు ఇంటి వైపే చూస్తారు.ఎందుకంటే ఎవ్వరి కష్టం అయినా తన కష్టంగా బావించి వారికి అండగా నిలుస్తున్నారు గనుకే.చిడిపి పంచాయతీ అన్ని విధాలా అభివృద్ధి బాటలో పయనిస్తోందంటే అదంతా సర్పంచ్ లక్ష్మణరావు చలవే.ఎలాఃటి స్వార్ధం లేకుండా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు ను ఎంతో మంది అబినందిస్తున్నారు. హేట్సాప్ లక్ష్మణరావు గారు.

# ప్రతి గ్రామానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులతో పాటు మినీ బస్సులను నడపాలి

## ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు నూరు అహమ్మద్

**ఆదోని నవంబర్ 04 ( నిజం చెబుతాం ) :** గనేకల్లు గ్రామ సమీపంలో ఆటో ప్రమాదంలో ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయానికి దర్శనానికై వెళ్తున్న ఇద్దరు కర్ణాటక భక్తులు ఆటో ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని . మరణించిన వారికి మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి సంతాపం తెలియజేస్తుందని. ఆటో ప్రమాదాల్లో తరచూ సామాన్యులు ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరం. దీనికి నివారణగా ప్రభుత్వము ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, మితిమీరిన వేగంతో ఆటో నడపడం,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం మరియు మూడు చక్రాల ఆటోలు బ్యాలెన్స్ తప్పటం ఇలాంటి అనేక కారణాల వల్ల ఆటో ప్రమాదాలు తరచుగా జరగడం దానికి సామాన్యులు బలి కావడం జరుగుతున్నది. కాబట్టి ఆటో ప్రమాదాలను నివారించడానికి సామాన్యప్రజలు రోడ్డు ప్రమాదాలలో బలి కావడాన్ని నివారించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి బస్సుతో అవసరం ఉన్న చోట మినీ బస్సులను నడపాల్సిన అవసరం ఏర్పడింది. పెద్ద బస్సులు నడపడం వీలుకాని రూట్లో చిన్న చిన్న బస్సులు నడిపే అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆటో ప్రమాదాల నివారించడానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు

# అర్హులైన అందరికీ ఉచితంగా ఉపకరణాలు అందిస్తాం : వాసంశెట్టి సత్యం




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం ) నవంబర్ 4..( నిజం చెపుతాం న్యూస్ ) :** దివ్యాంగులకు, వయోవృద్ధులకు సేవ చేసేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అలు పెరగని కృషి చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తెలిపారు. సోమవారం రామచంద్రపురం లోని ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఏ ఎల్ ఐఎంసి సంస్థ సౌజన్యంతో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ చేసేందుకు నిర్వహించిన గుర్తింపు శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నారని, అవసరమైన, అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు నేటి సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే మనసు కలిగి ఉండటమే గొప్ప విషయమని, దివ్యాంగులకు, వృద్ధులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా మంత్రి భావిస్తున్నరని అన్నారు.ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగా, ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో సంతృప్తినిసుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు త్వరలోనే ఉపకరణములు పంపిణీ చేస్తామని చెప్పారు.ఉపకరణములు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన ఏఎల్ఏఎంసి ఓ సంస్థ ప్రతినిధులు ఈడీపీ ప్రసన్న కుమార్ రష్మీ రంజన్, రాజా బాబు తదితరులను అభినందించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ గుర్తింపు శిబిరానికి సుమారు 400 మంది హాజరు కాగా 350 మంది వరకు అర్హులను గుర్తించామన్నారు.వీరికి త్వరలోనే ఉపకరణములు అందజేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్య నారాయణ, ఎంపిపి అంబటి భవాని, ఎంపీడీవో కె. పద్మజ్యోతి, కూటమి నాయకులు పాల్గొని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు మంత్రి సుభాష్ అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు.ముఖ్యంగా దివ్యాంగులకు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ శిబిరంలో రామచంద్రపురం, మండపేట నియోజక వర్గాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# అందరు సమన్వయంతో పని చేయాలి..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉందాం!

## శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**అల్లూరి జిల్లా జీ.కే వీధి నవంబర్ 4 ( నిజం చెపుదాం న్యూస్ ) :** గూడెం కొత్త వీధి మండల అధ్యక్షులు నిర్వహించిన నాయకులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మత్స్యరాస విశ్వేశ్వర రాజు శాసన సభ్యులు మండల నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ సమన్వయం చేసుకుంటూ అందరు కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేసి పనిచేయాలని కోరారు.గూడెం కొత్త వీధి మండలం ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వీరా విధేయులుగా ఉన్నారు మూడు సార్లు



స్థానిక సంస్థ ఎన్నికలకు పాడేరు నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి తోడుగా ఉంటూ మూడు సార్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గెలిపించారు, ఎమ్మెల్యే గా నన్ను మండలంలో మంచి మెజారిటీ ఇచ్చినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను నన్నారు .నాయకులు కార్యకర్తలు ఎటువంటి అధైర్య పడకండి మండల నాయకులకు ప్రజలకు నేను అండగా ఉంటా, మీరు స్థానిక నాయకులు గా ప్రజలకు తోడుగా నిలవండినన్నారు. మండలంలో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నమ్మకంగా ఉందాం అన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన పనితీరు చూస్తుంటే రాష్ట్రం మొత్తం అధోగతి చెందుతుంది, వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మనమందరం తోడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి,వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి, ముట్టడం సత్యనారాయణ ఎంపీటీసీ, బొబ్బిలి లక్ష్మి సర్పంచ్, గబులంగి హరిబాబు, కంకిపాటి వీరేంద్ర పడాలి సర్పంచ్,మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ లోత దేవుడు,చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య,వీరోజి నాగరాజు సర్పంచ్,కంకిపాటి రామారావు,వివిధ పంచాయితీలుఎంపీటీసీలు, సర్పంచులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



**నిజం న్యూస్ నవంబర్ 4 ( ఎర్రగొండపాలెం ప్రతినిధి ) :** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి దీంతో బైక్ పెట్రోల్ ట్యాంకి పగలడంతో 2 బైకులు మంటల్లో కాలిపోగా గొల్లపల్లి గ్రామానికి చెందిన తండ్రి హనుమంత్ రావు కుమారుడు.అరబోలు రాజు 20 సంవత్సరాలు.మంటల్లో కాలిపోగా మరో వ్యక్తి పార్షపు సునీల్.కీ గాయాలు కాగా మరో వ్యక్తి మృతిచెందినట్లు సమాచారం తెలుసుకున్న త్రిపురాంతకం పట్టణ పోలీస్ వారు ఎస్సై. శివ బసవరాజు సంఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# మానవ మృగాలను వెంటనే శిక్షించాలి

**కాకినాడ నవంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** దీపావళి రోజున రాత్రి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన కాజులూరు మండలం సలపాకలో చోటుచేసుకున్న విషయం తెలిసిందే. వివాహేతర సంబంధం, పాత కక్షలు నేపథ్యంలో సలపాకలోని బత్తుల చిన్నయ్య, అతని కుమారుడు రమేష్, సోదరుడు రాజు ముగ్గురిని అదే ప్రాంతానికి చెందిన పొట్లకాయలు నాగేశ్వరరావు, అతని కుమారులు సుబ్రహ్మణ్యం దొరబాబు వినోద్, భార్య బేబీ తో కలిసి ఇనుప రాడ్లతో అతికిరాకంగా తలపై దాడి చేసి హతమార్చారు. మృతుడు చెన్నై మరో సోదరుడు శ్రీను తలపై సైతం బలంగా కొట్టగా తీవ్రంగా గాయపరిచారు. సోమవారం సెలపాకలో గ్రామస్తులు నిందితుల ఫోటోలతో కూడిన బ్యానర్ను




చేతబట్టి ఈ మానవ మృగాలలో వెంటనే శిక్షించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారంతా కాకినాడ కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హత్య చేసిన ఐదుగురు నిందితుల్ని కఠినంగా శిక్షించాలని అధికారులను వినతిపత్రం అందజేశారు.



# గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై దృష్టి సారించండి

## జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**గూడెం కొత్త వీధి ( నిజం చెపుదాం ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 04 :** గ్రామాలలో ప్రజలకు నిత్యావసరాలైన త్రాగు నీరు, సాగు నీరు, విద్య, వైద్యం, రహదారుల ఏర్పాటుపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్షలో మంత్రివర్యులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. మన జిల్లాలో ఉన్న మూడు ఐటిడిఎల ఫరిధిలో ఉన్న ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలను ముఖ్యంగా నీటి వనరులు నీటి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఆసుపత్రులలో డాక్టర్లను నియమించినప్పటికీ వారు ఉండటానికి ఇష్టపడటం లేదని, వారికి వసతి సౌకర్యాలు లేవని, అదనంగా కొత్త అంబులెన్సులను కేటాయిస్తే మృతదేహాలను వారి గ్రామాలకు తరలించడానికి వినియోగించాలని మంత్రి దృష్టికి తీసుకు రాగా మంత్రి స్పందిస్తూ 35 అంబులెన్సులు, వంద ఫీడర్ అంబులెన్సులు మంజూరు అయ్యాయన్నారు.



స్థానికంగా ఉన్న డాక్టర్లను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేసారు.అరకు ఎంపి డా. తనూజా రాణి, మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమైనప్పటికీ సరిపడినంత నిల్వలు లేవని, సికిల్ సెల్ అనీమియలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సికిల్సెల్ అనీమియా వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి కార్డులు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, వారికి అందించే ఐదు వేల రూపాయల ఫించన్ ను పదివేలకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషాదేవి మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే అందరు ఎఎన్ఎంలు జిల్లాకు వస్తారని స్పష్టం చేసారు. అదేవిధంగా ఇటీవల వరదలకు పాడైన 43 కిలోమీటర్ల సీలేరు రహదారి నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047ను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ ఉండే విధంగా ప్రణాలికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తాగు నీరు సరఫరాకు అవసరమైన నీటి వనరులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్ధార్, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రి, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# స్త్రీ శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రికి సరస్వతి విగ్రహం బహుహరించిన అరుకు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ గంగులయ్య


**గూడెం కొత్త వీధి ( నిజం చెపుదాం న్యూస్ ప్రతినిధి ) :** అల్లూరి సీతారామరాజు నవంబర్ 4 ఈ రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి పాడేరు విచ్చేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమం,గుంతలు పూర్చే కార్యక్రమం, మరియు అధికారులతో సమీక్ష సమావేశం, అనంతరం దరఖాస్తు దారులతో ఫిర్యాదులు స్వీకరించడం మొదలగు కార్యక్రమాల నిమిత్తం పాడేరు విచ్చేసిన స్త్రీ శిశు సంక్షేమం,గిరిజన శాఖ మంత్రి మరియు అల్లూరి జిల్లా ఇంచార్జ్ అయిన గుమ్మడి సంధ్యారాణి కు జ్ఞాపికను జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య సరస్వతి విగ్రహం బహుకరించడం జరిగింది... గంగులయ్య తెలుపుతూ సరస్వతి విగ్రహం బహుకరుస్తున్న తరుణంలో గిరిజన ప్రాంతంలో సరస్వతి కుసుమాలు విరజల్లేటట్లు ఈ విగ్రహం చూసినప్పుడల్లా మీరు గుర్తుచేసుకుంటూ గిరిజన ప్రాంతం యొక్క విద్యాభివృద్ధికి కృషి చెయ్యాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిల్లంగి. పద్మ, అధికార ప్రతినిధి బొనుకుల.దివ్యలత, ఐటీ ఇంచార్జ్ సాలేబు.అశోక్, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గొర్లె.వీరవెంకట్ పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీకృష్ణ, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్



కుమార్, జీ. మాడుగుల మండల అధ్యక్షులు మాసాద.భీమన్న, గౌ!! అధ్యక్షులు తెరవాడ.వెంకట రమణ పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్, కార్యనిర్వహణ సభ్యులు తాంగుల.రమేష్, గూడెం మండల అధ్యక్షులు కోయ్యం బాలరాజు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాల. భూపాల్, మండల నాయకులు సుర్ల.సుమన్, కుంచే.దేవేంద్ర ప్రసాద్, ముదిలి. సుబ్బారావు, బీరం నాయకులు తల్లే త్రిమూర్తులు,చరణ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత, సమైక్యత బిజెపి లక్ష్యం : ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 4 ( నిజం చెపుతాం న్యూస్ ) :** రాజమండ్రి జిల్లా బిజెపి కార్యాలయంలో "సంఘటన్ పర్వ్ -2024" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా



డుతూ...దేశ సమగ్రత, సమైక్యత బిజెపి లక్ష్యం అని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బొమ్ముల దత్తు, ఉంగుటూరు మాలతిరాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కారానికి చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

**కాకినాడ, నవంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 6 తేదీన విద్యారంగం సమస్యల పరిష్కారానికి చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నా మని ఈ కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కచ్చేరి పేటలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వసతి దీవెన, విద్యా దీవెన బాకాయిలు 3480 కోట్ల రూపాయలు పెండి ంగ్లో ఉన్నాయని వీటిని విడుదల చేస్తామని అధికారంలోకి రాకముందు చెప్పినటువంటి కుటమి ప్రభుత్వం నాయకులు నేడే అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం దానిమీద మాట్లాడటం లేదని విమర్శించారు. చదువు పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడకపోవడం వలన తమ సర్టిఫికెట్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని, అదే విధంగా గత పది రోజులు



నుండి రాష్ట్రంలో అనేక యూనివర్సిటీలో మరియు మన కాకినాడ జిల్లాలో జేఎన్టీయూకే పరిధిలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కాలేజీల్లో పిజి రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం వేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులే ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడంతో ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు కడతే గాని పరీక్ష ఫీజులు కట్టించుకోమని విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నాయి. కావున తక్షణం పెండింగ్ లో ఉన్న విద్యాదివెన,వసతి దీవెన డబ్బులు వేయాలని ఈ సంవత్సరం ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు చదువుకునేటువంటి విద్యార్థులకు ఇస్తామన్న తల్లికి వందనం డబ్బులు మీద స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబరు 77 వలన పేద మధ్యతరగతి విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివేటటువంటి అవకాశం పోయిందని తక్షణమే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, జిల్లాలో శిథిల వ్యవస్థలో ఉన్న హాస్టల్ భవనాలకు నూతన భవనాలు నిర్మించాలని, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక,ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ సమస్యలపై పలుమార్లు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా జాయింట్ కలెక్టర్ , జిల్లా స్థాయి అధికారులకు విన్నవించిన కనీసం పట్టించుకోవడంలేదని కావున 6 తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మణికంఠ, వాసుదేవ్ జిల్లా సహాయ కార్యదర్శి సాహిత్,సంజయ్, చిన్ని, జిల్లా కమిటీ సభ్యులు విపిన్ కుమార్,జయరాం, గోపాల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులు ఇచ్చిన పంచాయితీలు అభివృద్ధి శూన్యం

**గూడెం కొత్త వీధి ( నిజం చెపుదాం ) :** గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 4 జీకే వీధి మండలంలో అన్ని పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది, అయినప్పటికి గ్రామాలలో కొన్ని గ్రామాలలో విద్యుత్ దీపాలు అమర్చి అధికారులు మామా అనిపించి చేతులు దులుపెసుకున్నారు ఇంకా అనేక గ్రామాల్లో విద్యుత్ దీపాలు లేక చీకటి అంధకారంలో ములుగుతున్నాయి, కనుక సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేపమే అని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి కోసం పంచాయితీ అభివృద్ధి కోసం ఖర్చు చెయ్యాలని లేదంటే కూటమి నాయకులు దానిపై కటింగా చర్యలు తీసుకోక తప్పదని బీజేపీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి /ఏ.ఎస్.ఆర్. జిల్లా బీజేపీ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ దుక్కేరి.ప్రభాకరరావు ఎచ్చరించారు అలాగే



ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాల ఏర్పాట్లు సందర్చించి ఏర్పాటు సరిగ్గా లేని పంచాయితీ అధికారులపై తగుచర్యలు తీసుకోవాలని సూచించారు

# అంధకారంలో కోమరిపాలెం పంచాయతీ

## కానరాని పంచాయతీ అధికారులు..అవస్థలు పడుతున్న స్థానిక ప్రజలు

**అనపర్తి నియోజకవర్గం ఇంచార్జి ( నిజం చెపుతాం ) నవంబర్ 4 :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, కోమరిపాలెం గ్రామ పంచాయతీ లో అధికారుల పరిస్థితి వేరు. పంచాయతీలో పలు సమస్యలకై స్థానిక ప్రజలు పంచాయతీ గుమ్మం ఎక్కిన అందుబాటులో సచివాలయం సిబ్బంది కానరావటం లేదు. స్థానిక ప్రజలు పలు సమస్యలు "నిజం ప్రతినిధి" దృష్టికి తీసుకు రావడంతో సెర్చ్ ఆపరేషన్ చేయడంతో నిజాలు బయటపడ్డాయి. విధులకు హాజరు కావాల్సిన పంచాయతీ సెక్రటరీ పంచాయతీ లో లేరు. ఎటు చుసిన కాలి సీట్లు దర్శనం ఇస్తున్నాయి. పంచాయతీ జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఒకరే రెండు వర్క్ లు ఒకరే చేసే దృశ్యం "నిజం చెపుతాం" పడింది. అందుబాటులో లేని పంచాయతీ మూమెంట్ రిజిస్టర్, కోమరిపాలెం పంచాయతీ లో ప్రజలకు సేవ చెయవల్సిన అధికారులే అందుబాటులో లేకుండా పోతున్నారు. మూమెంట్ రిజిస్టర్ కోసం పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ని అడిగితే నాకు తెలీదని తెలపడం గమనార్హం. పంచాయతీ పరిధిలో నడుస్తున్న వ్యవహా రాన్ని మండల స్థాయి అధికారులకు తెలుపగా, చూద్దాం అంటూ నీళ్లు నమలడం పలు అనుమా నాలకు తావిస్తోంది. అడగండి అనడంలో 'నీగుడం' ఆ పై అధికారులకే ఎరుక.. పంచాయతీ విషయంలో నాయకులు, పంచాయతీ అధికారులు గ్రామం లో సచివాలయం 1 ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు తెలుపు తున్నారు. సదరు



పంచాయతీ విషయంలో పై అధికా రులు కొంతమంది స్థానిక నేతల ప్రోద్భలంతో ఆడింది ఆట - పాడింది పాటగా నడచు కొంటున్నారని విమర్శ లు వినిపిస్తున్నాయి. సదరు పంచాయతీ అధికారిపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ దర్యాప్తు చేసి ప్రజలకు పంచాయతీ అధికారి అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకొంటారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) నవంబర్ 4..( నిజం చెపుతాం న్యూస్ ) :** రామచంద్రపురం వైయస్సార్ నగర్ లో సోమవారం కూటమి నాయకులు బృందంగా ఏర్పడి ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతను ఓటు నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటు ప్రజాస్వామ్యంలో శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు.నవంబర్ 6 గడువు తేదీ అని తెలిపారు.

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**కాకినాడ నవంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో కాకినాడలోనే శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల్లో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణలతో ఆలయాలని మార్మోగాయి. కాకినాడ లోనే పెద్ద శివాలయం బాలత్రిపుర సుందరి ఆలయం, రామారావు పేట వెంకట్ నగర్, జగన్నాధపురం తదితర ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. ఆయా ఆలయాల్లో శివలింగాలు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చాయి. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయా ఆలయాల కార్యనిర్వహణాధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

# అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న వెంకటరమణ

**తూర్పుగోదావరి జిల్లా ( రంగంపేట ) నవంబర్ 4..( నిజం చెపుతాం న్యూస్ ) :** మన హక్కులకై పోరాడు -సాధించు ఉద్యమ సంస్థ, ఇండియన్ యాక్ట్స్ అవార్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కుందేటి వెంకట రమణ భారతీయ చట్టాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు, ఉద్యమ సంస్థ, ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005, వినియోగ దారుల రక్షణ చట్టం1986, పలు చట్టాలపై రాష్ట్ర అవగాహన కల్పిస్తూ,చట్టాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారు.పత్రికా రంగంలో 20 సంవత్సరాలుగా అనుభం కలిగి అస్త వ్యస్థంగా ఉన్న కార్యాలయాల అధికారులు అవినీతి పతులపై, పత్రికల్లో ఎన్నో ఆర్టికల్స్ వ్రాసి ప్రజలను చైతన్య పరచిన వెంకట రమణ కృషికి తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ప్రతిభ అవార్డ్స్ " డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం" లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ పురస్కారం లభించింది. ఉలవలపూడి వెంకట రత్నం సారధ్యంలో ఆర్గనైజషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు చేతుల మీదుగా ఆదివారం రాత్రి విజయవాడ లోని హనుమంతురాయ గ్రంథాలయంలో అవార్డ్ అందుకు న్నారు.ఈ సందర్భంగా వెంకటరమణకు ఇండియన్



యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శిసయ్యద్ లాల్ సాహెబ్, జాయింట్ సెక్రెటరీ లంకపల్లి ఎంకోజి, విజయవాడ సిటీ మహిళా చైర్మన్ అదెళ్ల శరణ్య, కోటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ కోడి తాతారావు,సభ్యులు, సామాజిక కార్యకర్తలు, పలువురు అభినందనలు తెలిపారు.

# అసరాడ గ్రామంలో లో ల్యాండ్ రీ సర్వే పై ప్రత్యేక సమావేశం



**గూడెం కొత్త వీధి ( నిజం చెపుదాం ) :** గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 4 మండలంలోని రింతాడ పంచాయతీ ఆసరాడ గ్రామంలో రైతుల భూమి రీ సర్వే పై ప్రత్యేక సమావేశాన్ని గూడెం కొత్త వీధి డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఏర్పాటు చేశారు. రైతులు గ్రామంలోని భూమి సరిహద్దులను,గ్రామంముఖ చిత్రాన్ని రీ సర్వేలో తెలుసు కోవచ్చని,ప్రతి రైతు యొక్క సాగుభూమి సరిహద్దులు తెలుసుకునే వీలుంటుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు డి.టీ సత్యనారాయణ, విఆర్ఓ సర్వేయర్ కమల,సర్పంచ్ బొబ్బిలి లక్మి, మాజీ ఎంపీటీసీ కాంతమ్మ, రంగారావు, గ్రామస్తులు బలయ్యపడాల్, ఆనందం, శ్రీరాములు, కృష్ణ,శేఖర్, నారాయణ,కేశవరావు తదితర రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

# 1.50 కోట్ల రూపాయలతో ఊర చెరువు సుందరీకరణలో విషయంలో అవినీతి భాగోతం : ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా ( బిక్కవోలు ) నవంబర్ 4..,( నిజం చెపుతాం న్యూస్ ) :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో 1.50 కోట్ల రూపాయలతో ఊర చెరువు సుందరీకరణలో భాగంగా భారీ అవినీతి జరిగిందని పలు ఆరోపణలు రావడంతో రుడా అధికారులతో కలిసి ఆరోపణలు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బలభద్రపురం గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వ కాలంలో బలభద్రపురంలో గల ఊరచెరువు సుందరీకరణ మాట అటు నుంచి చెరువుకి రావలసిన నీళ్లు రాకుండా చేసి చెరువు నుండి వెళ్ళవలసిన నీళ్లు వెళ్లకుండా చేయడంతో మత్స్యకారులు తనకి ఫిర్యాదు చేయడంతో రూడా అధికారులతో సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు.చెరువుసుందరీకరణలో భాగంగా కోటి 50 లక్షలు రూపాయలు రూడా నుంచి మంజూరు చేయడం జరిగిందని రుడా అధికారులను వివరణ కోరగా అధికారులు చెప్పే మాటలకు అక్కడ జరిగిన అభివృద్ధికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి అడిగిన ప్రశ్నలకు అధికారులు నుండి ఏ విధమైన స్పందన లేకపోవడం గమనార్హం. అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా నీళ్లు నమిలారు.అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం చెరువు సుందరీకరణలో బహిరంగ వ్యాయామశాల వాకింగ్ ట్రాక్ చిన్నపిల్లలు ఆడుకోవడానికి కావలసిన సామాగ్రి అమర్చినట్టు అధికారులు ఇచ్చిన వివరాలు చూసి నివ్వెరపోవడం గ్రామస్తుల వంతయింది. రూ.1.50 కోట్ల ఊర చెరువు సుందరీకరణ పేరుతో భారీగానే నిధులు స్వాహా చేశారని



ప్రజలు గుసగుసలాడుకుంటున్నాని విశ్వసనీయ సమాచారం.అంతే కాకుండా చెరువుకు ఎగువ నుంచి రావలసిన నీరు ఏ విధంగా వస్తుంది చెరువులో ఉన్న నీరు దిగువకు ఏ విధంగా వెళుతుందని అధికారులను ప్రశ్నించారు.విషయం అవగాహన లేకుండానే నిధులు ఎలా మంజూరు చేశారంటూ ఎమ్మెల్యే నిలదీయడంతో అధికారులు బాగోతం బయటపడటమే కాకుండా అధికారులు కూడా గత ప్రభుత్వ నాయకులతో కుమ్మక్కయ్యారని తేటతెల్లమవుతుందని కూటమి నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా నీతి,నిజాయితీకి మారుపేరు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఏమి సమాధానం చెబుతారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిలదీశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

## జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**గూడెం కొత్త వీధి ( నిజం చెపుదాం ) :** గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 4 :గిరిజన యువత ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యా రాణి అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎపి ఆర్ కళాశాలలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలతో జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని అన్నారు. తలిదండ్రులు చెప్పిన మాట విని మంచిగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు.



బాల్య వివాహాలను వ్యతిరేకించాలని చెప్పారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు త్వరలోనే కాస్మోటిక్స్ అందజేస్తామన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన ఉండాలని సూచించారు.ఏ ఆడ పిల్లలను మాత్రమే కాదు మగ పిల్లలను సంస్కార వంతంగా పెంచాలని చెప్పారు. బాగు చదువుకుని జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు అధికారులు గా ఎదగాలన్నారు. మాలాగా రాజకీయ నాయకులు కావద్దని అన్నారు. శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆటలు ఆడుకోవా లన్నారు. మొబైల్ ఫోన్లుకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం ఎం. ఎల్. ఎ శిరీషా దేవి, ఐసిడి ఎస్ పి.డి. ఎన్. సూర్య లక్ష్మి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకపురాణం – 3వ అధ్యాయము

**కార్తీక మాస స్నాన మహిమ..బ్రహ్మ రాక్షసులకు ముక్తి కలుగుట**

జనక మహారాజా ! కార్తీక మాసమున యే ఒక్క చిన్న దానము చేసిననూ , అది గొప్ప ప్రభావము గలదై వారికి సకలైశ్వర్యములు కలుగుటయే గాక మరణానంతరము శివ సాన్నిధ్యమును చేరుదురు. కానీ , కొంత మంది ఆస్థిరములైన భోగ భాగ్య ములు విడువలేక , కార్తీక స్నానములు చేయక , అవినీతి పరులై , భ్రష్టులై సంచరించి కడకు క్షుద్ర జన్మలు అనగా కోడి , కుక్క , పిల్లిగా జన్మిం తురు. అథమము కార్తీక మాస శుక్ల పౌర్ణమి రోజు అయిననూ స్నాన దాన జప తపాదులు చేయక పోవుట వలన ననేక చండాలాది జన్మ లెత్తి కడకు బ్రహ్మరాక్షసిగా పుట్టెదరు. దీనిని గురుంచి నాకు తెలిసిన యితిహాసమొకటి వినిపించెదను. సపరివారముగా శ్రద్ధగా ఆలకింపుము.

**బ్రహ్మ రాక్షసులకు ముక్తి కలుగుట**

ఈ భారత ఖండ మందలి దక్షిణ ప్రాంతమున ఒకానొక గ్రామములో మహా విద్వాంసుడు , తపశాలి , జ్ఞానశాలి , సత్య వ్యాక్య పరిపాలకుడు అగు ‘ తత్వనిష్టుడు’ అను బ్రాహ్మణుడొక డుండెను. ఒక నాడాహా బ్రాహ్మణుడు తీర్థ యాత్ర సక్తుడై అఖండ గోదావరికి బయలుదేరును. ఆ తీర్థ సమీపమున ఒక మహా వట వృక్షంబు పై భయంకర ముఖములతోను , దీర్ఘ కేశములతోను , బలిష్టంబులైన కోరలతోను , నల్లని బాన పొట్టలతోను , చూచువారుకి అతి భయంకర రూపములతో ముగ్గురు బ్రహ్మరాక్షసులు నివసించుచూ , ఆ దారిన పోవు బాట సారులను బెదిరించి వారిని భక్షించుచు ఆ ప్రాంత మంతయు భయకంపితము చెయుచుండిరి. తీర్థ యాత్రకై బయలుదేరి అఖండ గోదావరి పుణ్య క్షేత్రమున పితృ దేవతలకు పిండ ప్రదానము చేయుటకు వచ్చుచున్న విప్రుడు అ వృక్షము చెంతకు చేరుసరికి యథా ప్రకారము బ్రహ్మ రాక్షసులు క్రిందకు దిగి అతనిని చంపబోవు సమయమున , బ్రాహ్మణుడు ఆ భయంకర రూపములను చూచి గజ గజ వణుకుచూ యేమియు తోచక నారాయణ స్తోత్రం భిగ్గరగా పఠించుచు ‘ ప్రభో ! ఆర్త త్రాణ పరాయణ ! అనాధ రక్షక ! ఆపధలోనున్న గజేంద్రుని , నిండు సభలో అవమానాలు పలగుచున్న మహాసాధ్వి ద్రౌపదిని , బాలుడగు ప్రహ్లాదుని రక్షించిన విధముగానే – ఈ పిశాచములు బారినుండి నన్ను రక్షించు తండ్రీ ! అని వేడుకొనగా , ఆ ప్రార్ధనలు విన్న బ్రహ్మ రాక్షసులకు జ్ఞానోదయం కలిగి ‘మహానుభావా ! మీ నోటినుండి వచ్చిన శ్రీమ న్నారాయణ స్తుతి విని మాకు జ్ఞానోదయం అయినది మమ్ము రక్షింపుడు’ యని ప్రాదేయపడిరి. వారి మాటలకూ విప్రుడు ధైర్యం తెచ్చుకొని ‘ ఓయీ



! మీరెవరు ? ఎందులకు మీకి రాక్షస రూపంబులు కలిగెను ? మీ వృత్తాంతము తెలుపుడు’ అని పలుకగా వారు ‘విప్ర పుంగవా ! మీరు పూజ్యులు , ధర్మాత్ములు , వ్రతనిష్టాపరులు , మీ దర్శన భాగ్యం వలన మాకు పూర్వ జన్మ మందలి కొంత జ్ఞానము కలిగినది. ఇక నుండి మీకు మా వలన యే ఆపద కలగదు’ అని అభయమిచ్చి , అందొకహా బ్రహ్మ రాక్షసుడు తన వృత్తాంతము ఈవిదముగా చెప్పసాగెను. నాది ద్రావిడ దేశం బ్రహ్మనుడను నేను మహా పండితుడనని గర్వము గలవాడినై యుంటిని. న్యాయాన్యాయ విచాక్షణలు మాని పసువునై ప్రవర్తించితిని , బాటసారుల వద్ద , అమాయకపు గ్రామస్తుల వద్ద దౌర్జన్యంగా దానం లాగుకోనుచు , దుర్వ్యసనాలతో భార్య పుత్రాదులను సుఖపెట్టక , పండితులను అవమానపరచుచు , లుబ్దుడనై లోక కంటకుడిగ నుంటిని. ఎట్లుండగా ఒకానొక పండితుడు కార్తీక మాస వ్రతమును యథావిధిగా నాచరించి భూత తృప్తి కొరకు బ్రాహ్మణ సమర్ధన చేయు తలంపుతో పదార్ధ సంపాదన నిమిత్తము దగ్గరున్న నగరమునకు బయలుదేరి తిరుగు ప్రయాణములో మా ఇంటికి అతిథిగా వచ్చేను. వచ్చిన పండితుని నేను దూషించి , కొట్టి అతని వద్ద ఉన్న ధనము , వస్తువులు తీసుకోని ఇంటినుండి గెంటి వేచితిని. అందులకు విప్రునకు కోపము వచ్చి ‘ఓరి నీచుడా ! అన్యక్రాంతముగ డబ్బు కూడా బెట్టినది చాలక , మంచి చెడ్డలు తెలియక , తోటి బ్రాహ్మణుడని గూడా ఆలోచించక కొట్టి తిట్టి వస్తు సామాగ్రిని దోచుకొంటివి , నివు రాక్షసుడవై , నరభక్షకుడవై నిర్మానుష్య ప్రేదేశాములలో నుందువు’ గాక ! అని శపించుటచే నాకీ రాక్షస రూపము కలిగినది. బ్రహ్మాస్త్రమునైన తప్పించుకొవచ్చును కానీ బ్రాహ్మణ శాపమును తప్పించలేము గదా ! కాన నా అపరాదము క్షమింపుమని వారిని ప్రార్ధించితిని. అందులకతడు దయతలచి’ ఓయీ ! గోదావరి క్షేత్రమందొక వట వృక్షము గలదు. నివందు నివసించుటచే బ్రాహ్మణుడి వలన పునర్జన్మ నొందుదువు గాక’ అని వేడలి పోయాను. ఆనాటి నుండి నేని రాక్షస స్వరుప మున నరభక్షణము చేయుచుంటిని. కాన , ఓ విప్రోతమ ! నన్ను నా కుటుంబము వారిని రక్షింపు మని మొదటి రాక్షసుడు తన వృత్తాంతమును జెప్పెను. ఇక రెండవ రాక్షసుడు – ‘ ఓ ద్విజోత్త మా ! నేను కూడా పూర్వ జన్మలో బ్రహ్మనుడనే. నేను నీచుల సహవాసము చేసి తల్లితండ్రులను భాదించి వారికీ తిండి పెట్టక మాడ్చి అన్నమో రామచంద్రాయను నటులచేసి , వారి యెదుటనే నా బార్య బిడ్డలతో పంచభక్ష్య పరమన్నములతో భుజించుచుండేడివాడను. నేను యెట్టి దానధర్మ ములు చేసి ఎరుగను , నా బంధువులను కూడా హింసించి వారి ధనం అపహరించి రాక్షసుని వలె ప్రవర్తించితిని. కావున , నాకీ రాక్షస సత్వము కలిగెను. నన్ని పాప పంకిలము నుండి ఉ ద్దరింపుము’ అని బ్రాహ్మణుని పాదములపై పడి పరి పరి విధముల వేడుకొనెను. మూడవ రాక్షసుడు కూడా తన వృత్తాంతమును యిటుల తెలియ జేసెను. ‘ మహాశయా ! నేనొక సంపన్న కుటుంబములో పుట్టిన బ్రహ్మణుడను. నేను విష్ణు ఆలయములో అర్చకునిగా నుంటిని. స్నాన మైనను చేయక , కట్టుబట్టలతో దేవాలయములో తిరుగుచుండేడి వాడను భగవంతునికి ధూప దీప నైవేద్యము లైనను అర్పించక , భక్తులు గొనితెచ్చిన సంభావమును నా వుంపుడు గత్తెకు అందజేయుచు మద్యం మాంసము సేవించుచు పాపకార్యములు చేసినందున నా మరణనంతరము ఈ రూపము ధరించితిని , కావున నన్ను కూడా పాప విముక్తిని కావింపు’ మని ప్రార్ధించెను. ఓ జనక మహారాజ ! తపోనిష్టుడగు ఆ విప్రుడు పిశాచములు దినలపము లాలకించి ‘ఓ బ్రహ్మ రాక్షసులారా ! భయపడకుడు. మీరు పూర్వ జన్మలో చేసిన ఘోర క్రుథ్యంబులవల్ల మీకీ రూపములు కలిగెను. నా వెంట రండు మీకు విముక్తిని కలిగింతును’ అని, వారి నోదార్చి తనతో గొనిపోయి ఆ ముప్పురి చేతన విముక్తి సంకల్పము చెప్పుకొని తనే స్వయముగా గోదావరిలో స్నానమాచరించి స్నాన పుణ్య ఫలమున ముగ్గురు బ్రహ్మ రాక్షసులకు దారపోయగా వారి వారి రాక్షస రూపములు పోయి దివ్య రూపములు ధరించి వైకుంటమున కేగిరి. కార్తిక మాసములో గోదావరి స్నానమాచరించిన చో హరిహరాదులు సంతృప్తి నొంది , వారికీ సకలైశ్వర్యములు ప్రసాదించుదురు. అందువలన , ప్రయత్నించి అయినా సరే కార్తీక స్నానాలను ఆచరించాలి.

**ఇట్లు స్కాంద పురాణాంతర్గత, వశిష్ట ప్రోక్త కార్తిక మహాత్య ముందలి మూడవ అధ్యాయము – మూడవ రోజు పారాయణము సమాప్తము.**

# సమస్యలు నాణ్యతగా పరిష్కరించండి – జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం( నిజం చెవుదాం ) :** “ ప్రజా సమస్యల పరిష్కార వేదిక “( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) వచ్చే ఫిర్యాదులను బాధితులకు న్యాయం జరిగేలా పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉ oదని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పి జి ఆ ర్ ఎ స్ ) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 383 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికా రులను ఆదేశిం చారు. ఎలాంటి పెండింగ్ ఉ ంచకుండా సకాలంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంపై ఎప్ప టికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికా రులను ఆదేశిం చారు.



పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనపరచిన ఎంపిడిఓలు, మండల నోడల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి సర్టిఫికెట్ల పంపిణీ : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనపరచిన ఎంపిడిఓలు, మండల నోడల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లను అందించారు. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీన ఒకటవ రోజు 98.59 పెన్షన్లను పంపిణీ చేసిన డి.హీరేహాల్ మండలం ఎంపీడీఓ ఎస్.దాసానాయక్, అదే నెల డి.హీరేహాల్ మండలంకు సంబంధించి ఉత్తమ పర్యవేక్షణ, చెల్లింపుల పర్యవేక్షణకు సంబంధించి మండల నోడల్ అధికారి పిఆర్ఐ సర్కిల్ ఎస్ఈ ఎండి.జహీర్ అస్లాంను, అక్టోబర్ ఒకటో తేదీన ఉదయం 7 గంటలకే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసిన పుట్లూరు మండలం అరకటివేముల సచివాలయం వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి.ప్రతిమకు, అదే నెల ఉదయం ఏడు గంటలకు ( గంటన్నరలో) జిల్లాలో అత్యధిక పెన్షన్లను చెల్లించిన కుందుర్పి మండలం కుందుర్పి-1 సచివాలయం గ్రామ సర్వేయర్ వి.వీరాంజనేయులకు శాలువా కప్పి సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ అందించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో నవంబర్ 1వ తేదీన ఒకటవ రోజు జిల్లాలోని పామిడి మండలంలో 98.29 పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపీడీఓ తేజోష్ణ, పామిడి మండలం ఉత్తమ పర్యవేక్షణ, చెల్లింపుల పర్యవేక్షణకు సంబంధించి మండల నోడల్ అధికారి చేనేత జౌళి శాఖ ఏడి పి.శ్రీనివాసరెడ్డిని, అలాగే ఒకటవ తేదీన ఉదయం 7 గంటలకే 100 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన గుత్తి మండలం కరడికికొండ సచివాలయం ఏఎన్ఎం ఆర్.సునితమ్మ, అదే నెల ఉదయం ఏడు గంటలకు ( గంటన్నరలో) జిల్లాలో అత్యధిక (88 శాతం) పెన్షన్లను అందించిన బొమ్మనహాల మండలం ఉద్దేహాల్ గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సి. సాయికిరణ్ లకు శాలువా కప్పి సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఉ త్తమంగా పనిచేసిన అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.

**విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేత...**

వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్పొరేషన్ నుండి హిందూపురంకు చెందిన మాస్కీర్ కు క్యాలిపర్ కృత్రిమ కాళ్లను, గుడివాండ్లపల్లికి చెందిన జయమ్మకు (ఎడమ), ముదిగుబ్బ మండలం ఈదలవారిపల్లికి చెందిన శ్రీరాములుకు కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ అందజేశారు. 7 వేల రూపాయలు చొప్పున విలువ చేసే కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు కూర్చున్న చోటుకే స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం



**పుట్టపర్తి, ( నిజం చెవుదాం ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలు అనుగుణంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయ సహకారాలతో ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాలలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖలు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ భవనంలో ఇన్చార్జ్ మంత్రిగా తొలిసారి హాజరై జిల్లా ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ టీ.ఎస్. చేతన్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె.పార్థసారథి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యప్రసాద్ యాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ఎస్ రాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్ఓ విజయ సారథి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగింది. అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయా శాఖ అధికారులు కర్తవ్య, నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందేలా ఆయా శాఖలు పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజలకు చేరువుగా అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని తపన పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాల మేరకు ప్రజలకు సుపరిపాలన అందించాలని మంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి ఆయా శాఖల లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

అంతకుముందు మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సమీక్ష సమావేశాలకు హాజరయ్యే ఆయా శాఖాధికారులు సమగ్ర సమాచార నివేదికలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా వృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న సీఎం చంద్రబాబు అని కొనియాడారు.

**150 రోజుల్లో 150 మంచి పనులు...**

మెగా డీఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు సంతకం చేశారని అన్నారు. ఒకటో తారీఖున లబ్దిదారుల ఇంటి వద్దకే పెంచిన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని మంత్రి అన్నారు. రూ.50 పట్టణ ప్రాంతాల్లోఅన్నాక్యాంటీన్లలోభోజనంపెడుతున్నామని, 150 రోజుల్లో రోజుకు ఒక మంచిపని చేసేలా మంచి పథకాలు అందించారని అన్నారు. గత ప్రభుత్వం లో రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తున్నాయని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 తో సీఎం ముందుకు వెళ్తున్నారని అన్నారు.ప్రజల కోసం ఉచిత ఇసుక ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చినట్లు మంత్రి అనగాని చెప్పారు. సీనేరేజి కూడా తీసేశారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. పేదలు ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోఅపారమైన ఖనిజ సంపద నిల్వ ఉన్నదని తెలిపారు. నా నియోజకవర్గం ఎలాగ అభివృద్ధి చేయుచున్నాను అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లాను అభివృద్ధి చేస్తానని తెలిపారు, జిల్లాలో పెండింగ్ ఉన్న బిల్లులన్నీ సుమారు 97 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయి వాటిని చెల్లించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో జరిగే సమావేశాలలో మీ మీ శాఖలలో మంచి పట్టు సాధించాలని పేర్కొన్నారు. అజెండలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను సమగ్రంగా పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు .

# గౌరవించండి.. పనులు చేయండి

**ఒంగోలు( నిజం చెవుదాం ) :** ‘ప్రజాప్రతినిధులను గౌరవించండి. వారు చెప్పిన సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వండి. చట్టాలు, నిబంధనలకు లోబడి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చెప్పినవి చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో జిల్లా అధికారుల నుంచి గ్రామస్థాయి వరకు అందరూ సక్రమంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత కూడా ఉంది’ అని ఉన్నతాధికారులకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. తొలుత అధికారపార్టీ ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను దృష్టిలో ఉ ంచుకొని ఆయన అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం ఒంగోలు వచ్చిన ఇన్చార్జి మంత్రి తొలుత ఎంపీ మాగుంట నివాసంలో తనను కలిసిన ఎమ్మెల్యేలతో మాట్లాడారు. అక్కడే మంత్రి స్వామిని అడిగి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అధికారుల పనితీరుపై సమాచారం తెలుసుకున్నారు. ఆతర్వాత డీఆర్సీ సమావేశంలో సమస్యలపై చర్చకు ప్రాధాన్యం ఇచ్చారు. ఐదుగురు టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు చెప్పిన విషయాలను గమనించారు. ఆతర్వాత పోలీసు అతిథి గృహంలో జిల్లా మంత్రి స్వామి, ఐదుగురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు టీడీపీ ఇన్చార్జిలతో సమావేశమై కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్లను ఆహ్వానించి పలు కీలక అంశాలపై సమీక్ష చేశారు.

**కిందిస్థాయిలో మార్పు రావాలి**

పాలనాధికారులుగా కలెక్టర్, ఎస్పీలు పనిచేయటమే కాదు కిందిస్థాయి అధికారులు కూడా సక్రమంగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించినట్లు తెలిసింది. ఇటీవల ఒక ద్వితీయ స్థాయి జిల్లా అధికారి పశ్చిమ ప్రాంతానికి చెందిన ఒక ఎమ్మెల్యే ఒక రైతు సమస్యపై ఫోన్ చేస్తే సరిగా స్పందించకపోగా దూకుడుగా మాట్లాడినట్లు సమాచారం. ఆ విషయాన్ని వెంటనే జిల్లా మంత్రి స్వామి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లగా సదరు అధికారిని స్వామి పిలిపించి విషయం



తెలుసుకొని పనులు చేస్తారా.. లేదా? ప్రజాప్రతినిధి ఫోన్ చేస్తే గౌరవంగా మాట్లాడకపోవటం తగదని హెచ్చరించారు. ఆ అంశాన్ని ఇన్చార్జి మంత్రి ప్రస్తావిస్తూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లోకి వచ్చిన అధికారులు గౌరవంగా వ్యవహరించే విధంగా చూడాల్సిన బాధ్యత పాలనాధికారులపై ఉందని చెప్పినట్లు తెలిసింది. ఇదేసమయంలో పశ్చిమ ప్రాంతానికి చెందిన ఒక నాయకుడు మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్ పదేపదే తమ ప్రాంతానికి వచ్చి రేషన్ షాపులపై దాడులు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. ఆకాశ రామన్న పేరుతో వచ్చే ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని పనిగట్టుకొని కొన్ని షాపులపై దాడులు చేస్తున్నారని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఆ షాపుల్లో ఒక్క లోపం కూడా కనిపించక వెనుతిరిగాడని సమావేశం దృష్టికి తెచ్చాడు. ఒక ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజలతో సంబంధం ఉన్న కీలకమైన పోస్టులో ఉండే అధికారికి ప్రజలు, ప్రజాప్రతినిధులతో ఎలా వ్యవహరించాలో తెలియకపోవటం తమ దురదృష్టకరమని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

**ఈ చిన్న పనులకు సహకరించరా..**

రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కుకింగ్ ఏజన్సీల మార్పు, కిందిస్థాయి ఉద్యోగుల బదిలీలు ఇలాంటి విషయాల్లో తమ మాట చెల్లకపోతే అధికారపార్టీ ఎమ్మెల్యేకు విలువ ఏం ఉ ంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూటిగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ చిన్న పనులు కూడా చేయలేని వారు మీరేమి ఎమ్మెల్యేలంటూ సొంత పార్టీ కార్యకర్తలు వెక్కిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కొందరు అధికారులు చెప్పే కుంటిసాకులతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందని అన్నట్లు తెలిసింది. ఆ వెంటనే మరికొందరు టీడీపీ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ఇది ముమ్మాటికి నిజం ఈ విషయంలో మంత్రులు సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు సమాచారం. పశ్చిమ ప్రాంతానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ‘ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ చెప్పిన మాటలు విని మమల్ని అపార్థం చేసుకుంటున్నారు.

EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888